విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 16 ఏప్రిల్ 2025 8 పేజీలు

విద్యుత్ బిల్లుల మాయాజాలం..!

- వినియోగదారులపై అదనపు భారం
- యూనిట్లు.. ఎనర్జీ చార్జీలలో తేడా
- బిల్లు తీసిన రోజు..స్లాబ్ బట్టి మోత
- సకాలంలో బిల్లు తీయకపోతే బాదుడే
- విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

విద్యుత్ బిల్లుల రూపంలో పెద్ద ఎత్తున ఆదాయం దండుకుంటున్న విద్యుత్ శాఖ ప్రజలకు విద్యుత్ బిల్లులు సకాలంలో అందించడంలో మాత్రం విఫలం అవుతోంది. విద్యుత్ బిల్లులు సకాలంలో తీయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం సైతం అదనపు చార్జీల బాదుడుతో వినియోగదారులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. విద్యుత్ బిల్లు తీయడం ఆలస్యం చేయడంతో శ్లాబులు మారిపోయి బిల్లులు మరింత మోత మోగే పరిస్థితి ఏర్పడింది.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: విద్యుత్ వినియోగదారులు వినియోగించిన యూనిట్లు ఒకటే..కానీ ఎనర్జీ చార్జీలలో మాత్రం భారీగా తేడా కనిపిస్తుంది. బిల్లు తీసిన రోజు..శ్లాబ్‌ను బట్టి చార్జీలు మారడమే ఇందుకు కారణం. ఈ విషయం తెలియక ఈసారి బిల్లు ఎందుకు ఎక్కువ వచ్చిందో అర్థం కాక వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. వివరాలు తెలుసుకుందామంటే ఎక్కడ అడగాలో? ఎవరిని అడగాలో? ఎలా తెలుసు కోవాలో తెలియదు. విద్యుత్ బిల్లులు సాధారణంగా నెలకోసారి తీస్తుంటారు. మీటర్ రీడింగ్ నమోదు చేసి నెల రోజులలో ఎంత మేర యూనిట్లు వినియోగిస్తే అంతమేర బిల్లు రావడం పరిపాటి. అయితే ఇక్కడ శ్లాబ్ రేట్లపరంగా విద్యుత్తు బిల్లులు జనరేట్ అవుతాయి. 50 యూనిట్ల వరకు ఒక్క రేటు..ఆ తర్వాత యూనిట్లు పెరిగేకొద్దీ శ్లాబ్ రేట్లు మారుతుంటాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో జనాలకు విద్యుత్ బిల్లులు సమయానికి తీయడంలో విద్యుత్ శాఖ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీంతో యూనిట్ శ్లాబ్‌లు పెరిగిపోయి విద్యుత్ బిల్లులు భారంగా మారే పరిస్థితి ఏర్పడింది.

సకాలంలో విద్యుత్ బిల్లులు తీయాలి

సకాలంలో విద్యుత్ బిల్లులు తీయండి మహా ప్రభో అంటూ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఏలూరు జిల్లాలో గృహ విద్యుత్ వినియోగదారులు 4,57,918, గృహేతర విద్యుత్తు వినియోగదారులు (వాణిజ్య) 54,663, పరిశ్రమల ▶మిగతా 2లో..

ఇంటి స్థలం కోసం

రేపు పేదల గోడు

రాజమండ్రికి రానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విశాలాంధ్ర-రాజమండ్రి : రాజమండ్రిలో పేదలు సొంత ఇల్లు లేక, అద్దెలు కట్టలేక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని పేదల గోడు వినేందుకు ఈనెల 17న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తో పాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ రాజమండ్రి రానున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు మంగళవారం స్థానిక అల్యూమినియం కాలనీ తాడితోట వీరభద్ర నగర్, ▶మిగతా 2లో..

పథకాలపై అవగాహన కల్పించాలి

20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాల లబ్ధిని అర్హులైన వారికి అందేలా అవగాహన కల్పించి గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించిన వికసిత భారత్-2047, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు చర్యలు చేపట్టి వికసిత కాకినాడ సాధనకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్ కోరారు. 20 సూత్రాల అమలు ▶మిగతా 2లో..

స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర

ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-టి నరసాపురం: స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య తెలిపారు. టి. నరసాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)మండల సమావేశం వీరంకి వెంకట్రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ సీపీఐ సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు.

ఉపాధి హామీ పథకం, సమా చార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం తేవడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో పాటు నిత్యావసరాల సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు ▶మిగతా 4లో..

పాఠశాల అదనపు గదులు పూర్తయ్యేనా?

మసకబారుతున్న ఘన చరిత్ర

విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయ్యేనా? అనే ప్రశ్న తలెత్తుతోంది. మండలంలో సీతానగరం గ్రామంలోని పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గత కొన్ని దశాబ్దాలుగా ఘన చరిత్ర ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ పాఠశాలకు గత ఐదు సవంత్సరాల క్రితం సుమారు ఒక కోటి రూపాయల నాబార్డ్ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. కానీ నేటి వరకు ఆ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నేటికీ నిర్మాణం పూర్తి కాలేదు. మరో అదనపు తరగతి గదుల భవనం నాడు నేడు రెండవ దశలో సుమారు 60 లక్షల రూపాయల

నిధులతో నిర్మాణం చేపట్టారు కానీ అది కూడా నేటి వరకూ పూర్తి కాలేదు. ప్రభుత్వాలు మారినా పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భవనాలు పూర్తి కాకపోవడంతో ఉన్న భవనాలలోనే విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన సాగిస్తున్నారు. పేరు ప్రఖ్యాతులు గాంచిన ఎందరో ▶మిగతా 4లో..

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు

విశాలాంధ్ర- ఉండి : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత దేశ ప్రజలందరిపై ఉందని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి నుండి బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సీపీఐ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ ప్రచార జాత ఆ పార్టీ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో చిన్న వంతెన సెంటర్, బాలాజీ రావు, పేట సంత మార్కెట్, సీతారాంపేట మీదుగా ఉండి పెద్ద వంతెన సెంటర్లో మంగళవారం ముగిసింది. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, మత

సామరస్యాన్ని కాపాడాలని, సిపిఐ ప్రజా పోరాటాలు వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినదించారు. మోడీ ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ పెద్ద వంతెన సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ మోడీ పాలనలో ▶మిగతా 4లో..

అదరహో అనిపించిన ఉప్పాకపాడు వార్షికోత్సవం

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు మోడల్ ప్రైమరీ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కర్నాటి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు నక్కా సుధాకర్ ఆధ్వర్యంలో 99వ వార్షికోత్సవం జరిగింది.

ఉపాధ్యాయులు అల్లుశ్రీను శిక్షణలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనిపించాయి. ఉపాధ్యా యులు పి.శ్రీదేవి మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను స్కూల్ కమిటీ వారిని కోరారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ వేమ నాగమణి, సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మహత్య మహాపాపం

3వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం.ఎ.సోమశేఖర్

విశాలాంధ్ర -భీమవరం: ఆత్మహత్యలు మహాపాపమని, చావే శరణ్యం కాదని, ఆత్మన్యూనతా భావం విడనాడి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని 3వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం.ఎ.సోమశేఖర్ హితవు పలికారు.

ఇటీవల వెలువడిన ఇంటర్, తదితర పరీక్షా ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటంపై సోమవారం మీడియా వద్ద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, సమాజం తమను ప్రశ్నిస్తారని క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడే ముందు ఒక్క నిముషం ఆగి మీ బంగారు భవిష్యత్తు పై నమ్మకం పెట్టు కున్న అమ్మానాన్నలు, అక్కాచెల్లెళ్ళు, అన్నాతమ్ముళ్ళ గురించి ఆలోచించాలని ఉద్బోధించారు. కేవలం ఒక్కసారి పరీక్ష తప్పినంత మాత్రాన అధైర్యపడకుండా, తదుపరి విజయం సాధించాలని ఆయన సూచించారు. క్షణికావేశంలో తొందర పాటు నిర్ణయాలు తీసుకుని తల్లిదండ్రులు ఆత్మ క్షోభకు గురి చేయవద్దని, మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన ఏలూరులో గోదావరి మీటింగ్ హాల్లో జరిగిన వేడుకల్లో కొయ్యలగూడెం ఏ ఎస్ డబ్ల్యు ఓ పరిధిలోగల కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు బహుమతులు గెలుచు కున్నారు. వల్లిపాక మహిదార్ , కన్నాపురం వాసవి గృహంలో 7 వ తరగతి చదువుతున్న షేక్ అజిత్ భాష , కొయ్యలగూడెం వసతి గృహంలో 9వ తరగతి చదువుతున్న దిగుమర్తి భాను పథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అంబేద్కర్ వ్యాసరచన పోటీల్లో బహుమతులు గెలుచుకున్నట్టు సాంఘిక సంక్షేమ అధికారి ముప్పిడి రాజు తెలిపారు. విద్యార్థులకు కలెక్టర్ మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

(1వ పేజీ తరువాయి)

చైర్మన్ లంకా దినకర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌తో కలిసి ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల పురోగతి, చేపట్టిన ప్రాజెక్టుల అమలు తీరు, మౌలిక సదుపాయాలు కల్పనపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, డీఆర్వో వెంకటరావు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకం ప్రస్తుత అమలు తీరు పైన, ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ అమలు తీరు, కాకినాడ పట్టణంలో స్మార్ట్ సిటీ, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాల పైన, గ్రామీణ సడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం సూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస యోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, కాకినాడ జిల్లాను పోర్ట్ ఆధారిత వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి, పర్యాటక రంగం అభివృద్ధి, జిల్లాలో పారిశ్రామికీకరణ తదితర అంశాలపై ఆయన జిల్లా కలెక్టర్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసితభారత్-2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో కాకినాడ జిల్లా పరిధిలో ఉన్న అవకాశాలు, ఎదురయ్యే సవాళ్లను అధిగమించి విజయవంతంగా వికసిత కాకినాడ జిల్లాగా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో అధికారులు పని చేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి లక్ష్యసాధనకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి త్రినాథ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల గోడు

(1వ పేజీ తరువాయి)

రైతు నగర్, ఆదెమ్మ దిబ్బ, శేషయ్య మెట్ట తదితర ప్రాంతాల్లో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు పి.లావణ్య, పి .త్రిమూర్తులు, నగరసమితి నాయకులు రామరాజు తదితర బృందం పేదల వద్దకు వెళ్లి కలిశారు.

అనంతరం తాటిపాక మధు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇల్లు లేని పట్టణ పేదలకు రెండు సెంట్లు భూమి ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. అనేక మునిసిపాలిటీ ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయని వాటిలో రెండు సెంట్లు భూమి పేదలకు ఇవ్వాలని మధు కోరారు. లేనిపక్షంలో సీపీఐ భూ పోరాటం చేసి పేదలకు పంచుతుందని ఆయన తెలిపారు.

ఈ నెల 17న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నగర, రూరల్ ఎమ్మెల్యేలను, కలెక్టర్‌ను కలిసి ఇళ్ల స్థలాల సమస్యలపై మాట్లాడతారని పేర్కొన్నారు. గతంలో రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో పేదలకు పాకలు వేసి పట్టాలిప్పించిన చరిత్ర సీపీఐకి ఉందని తెలిపారు. 17న జరిగే రామకృష్ణ పర్యటనలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మధు పిలుపునిచ్చారు.

మాయాజాలం (1వ పేజీ తరువాయి)

విద్యుత్ వినియోగదారులు 1440, వ్యవసాయ ఇతర విద్యుత్ వినియోగదారులు 77,430, ఆక్వా విద్యుత్ వినియోగదారుడు 4854 మంది ఉన్నారు.వీటిలో గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రతి నెల మూడవ తేదీన ప్రారంభించి ఒక్కో ప్రాంతానికి ఒక్కో తేదీన విద్యుత్ బిల్లులను జనరేట్ చేస్తారు. ఏ మాత్రం ఆలస్యం అయినా యూనిట్ శ్లాబులు మారిపోతాయి. విద్యుత్ బిల్లులలో ఒకటి నుంచి 50 యూనిట్ల వరకు ఒక ధర..50 నుంచి 100 యూనిట్ల వరకు ఇంకో ధర ఇలా అంచెలంచెలుగా యూనిట్ ధరలు మారిపోతాయి. ప్రతి నెల 50 యూనిట్లు లోపు ఖర్చు చేసే వినియోగదారుడు కి నాలుగైదు రోజులు ఆలస్యం అయితే విద్యుత్ యూనిట్లు పెరిగి బిల్లు మోత మోగనుంది. విద్యుత్ బిల్లులు సకాలంలో తీసేలా ప్రభుత్వం ప్రైవేటు వారికి అప్పగించింది. జిల్లాలో కొన్నిచోట్ల సరైన సమయంలో బిల్లులు తీయడం లేదు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామాలలోనూ ఇదే పరిస్థితి కొనసాగు తున్నట్లు తెలుస్తోంది.

విద్యుత్ బిల్లులు అందించడంలో విఫలం

విద్యుత్ బిల్లుల రూపంలో పెద్ద ఎత్తున ఆదాయం దండుకుంటున్న విద్యుత్ శాఖ ప్రజలకు విద్యుత్ బిల్లులు సకాలంలో అందించడంలో మాత్రం విఫలమవుతోంది. విద్యుత్ బిల్లులు సకాలంలో తీయకపోవడంతో వినియోగదారుడు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.గత వైసిపి ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం సైతం అదనపు చార్జీల బాదుడుతో వినియోగదారులను పీల్చిపి చేస్తున్నాయి. ఎనర్జీ,ఫిక్సిడ్, ట్రూ అప్,ఈడి చార్జీలు,ఎఫ్.పి. పి.సి.ఏ.1,2,3, చార్జీల రూపంలో వీరబాదుడు బాదుతోంది. నెలకు 600 విద్యుత్ బిల్లు వస్తే అందులో 200 అదనపు చార్జీలే ఉంటున్నాయి. ఇప్పుడు విద్యుత్ బిల్లు తీయడం ఆలస్యం చేయడంతో శ్లాబులు మారిపోయి బిల్లులు మరింత మోత మోగే పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ బిల్లులు సైతం సకాలంలో అందించకపోవడంపై కూటమి ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.విద్యుత్ బిల్లుల ఆలస్యంపై ఆ శాఖ అధికారులను అడిగినా సరైన సమాధానం లేదు.విద్యుత్ బిల్లుల ఆలస్యంపై ఆ శాఖ పరిధిలోని అధికారితో మాట్లాడ టానికి ప్రయత్నిస్తే ప్రైవేటుకు ఇచ్చారని తామేమి చేయలేమని చేతులెత్తేసిన పరిస్థితి ఉంది. బిల్లు కావాలంటే వాట్సప్ కు సర్వీస్ నెంబర్ పంపితే వచ్చి బిల్లు తీస్తారంటూ విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తుంది. విద్యుత్ బిల్లులు సకాలంలో తీయకపోతే ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత కాంట్రాక్టర్ ను నిలదీయాల్సిన అధికారులు తప్పించుకునే ధోరణిలో మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

ప్రపంచ కళా దినోత్సవం

విశాలాంధ్ర-కామవరపుకోట: ప్రజా అవసరాలు గుర్తించి వాటిని కళారూపాల ద్వారా ప్రదర్శించి ప్రజా సమస్యలు కళ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రజా కళాకారులు కృషి చేస్తారని ఏపి. ప్రజానాట్య మండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు అన్నారు.

ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా కామవరపుకోట వీరభద్ర కాలనీ అంబేద్కర్ సెంటర్లో జరిగిన కళాకారుల సమావేశంలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ కళల ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కళల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.నేడు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను కళాకారులు కళారూపాలు రూపొందించి గ్రామీణ ప్రాంతాల్లో వాటిని ప్రదర్శించి ప్రచారం చేస్తుందన్నారు. రంగస్థల కళాకారులు భైరవపాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ బుర్రకథ కళాకారుడు బండి సుబ్బారావు, మహిళా కళాకారిణి బండి సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

17న మినీ ప్లేస్మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ కళాశాలలో ఈ నెల 17న మినీ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో అపోలో ఫార్మసీ, కుశలవ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. 18-35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి ఉన్న వారు నైపుణ్యం.ఎపి.గవ్.ఇన్ లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని మరిన్ని వివరములకు 94418 41622 నెంబర్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

పేదల వైద్య నిమిత్తం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అల్లూరి సర్వారాయుడు ఫౌండేషన్ (నవభారత్ ఆయిల్ కంపెనీ) ద్వారా రూ. 5 లక్షల50వేల ఆర్థిక సహాయంతో ఆసుపత్రిలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం వారికి అవసరమయ్యే పరికరాలను ఆసుపత్రి చైర్మన్ ఎంపీపీ గంజిమల రామారావు ఆధ్వర్యంలో వైద్యాధికారిణి తస్లీమా, డెంటల్ డాక్టర్ శ్రీనివాస్, వైద్య సిబ్బందికి, పిఆర్ఓ ఏ.వి. రాఘవరావు,అసిస్టెంట్ మేనేజర్ సిద్దార్థ, ఏ ఎం లీలా కృష్ణ అందజేశారు.



పేద ప్రజల కోసం అల్లూరి సర్వారాయుడు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు నవభారత్ కంపెనీ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ నరసింహరాజు, నిమ్మగడ్డ కృష్ణవేణి, కాకర్ల శేషు, పోతురాజు, నిమ్మగడ్డ రవీంద్ర, జనసేన పార్టీ నాయకులు సంకు మధుబాబు, టిడిపి నాయకులు బొబ్బర చిన్నరాజు, నల్లూరి రాజేంద్రప్రసాద్, రైతులు,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసాద్‌కు గిన్నిస్ బుక్‌లో చోటు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో ఎర్రంపేట గ్రామానికి చెందిన జీవన ప్రసాద్ గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించినట్టు పేర్కొన్నారు. హలెల్ అంతర్జాతీయ మ్యాజిక్ స్కూల్ ఆధ్వర్యంలో పద్దెనిమిది దేశాలకు చెందిన కీబోర్డ్ కళాకారులతో ఎంట్రీలను ఆహ్వానించినట్టు తెలిపారు. ఈ పోటీలు 14వ తేదీ హైదరాబాదులో నిర్వహించగా గంట సేపు నాన్ స్టాప్‌గా ప్లే చేస్తూ నైపుణ్యత కనబరచిన 1046 మందిని విజేతలుగా ప్రకటించారన్నారు.

విజేత అయిన వారిలో తాను ఉన్నానని ఈ నేపథ్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరు నమోదు చేసినట్టు జీవన్ ప్రసాద్ తెలిపారు. గిన్నిస్ అడ్జిడి కేటర్ రిచర్డ్ స్టిన్నింగ్ అవార్డులను హైదరాబాదులో తనకు ఇచ్చారని తెలిపారు. ఎర్రంపేట గ్రామస్తులు జీవన్ ప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హలో మ్యాజిక్ స్కూల్ డైరెక్టర్ ఆగస్టిన్, పాల్గొన్నట్టు జీవన్ ప్రసాద్ పేర్కొన్నారు.

క్లాప్ డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర -భీమవరం: క్లాప్ డ్రైవర్ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, వారి అపరిష్కృత డిమాండ్లను నెరవేర్చి న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగా రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఎఐటియుసి అధ్వర్యంలో క్లాప్ డ్రైవర్స్ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భీమవరంలో

ఆందోళన నిర్వహిం చారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ గత మూడు నెలలుగా కాంట్రాక్టు ఏజెన్సీ వేతనాలను చెల్లించడంలేదని కుటుంబాలు ఎలా గడుస్తాయని నిప్పులు చెరిగారు. ప్రభుత్వం నుంచి బిల్లులు అందుకుంటున్న ఏజెన్సీ డ్రైవర్లకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ప్రకారం రు. 18,500 వేతనం ఇవ్వాల్సి ఉండగా రు. 12,000 మాత్రమే చెల్లిస్తున్నారని, పండుగలు, పబ్బాలు లేవని 365 రోజులు డ్యూటీ చేయాల్సిందేనని సెలవు పెడితే జీతం కట్ చేస్తున్నారని విమర్శించారు. వాహనాలు మరమ్మతులు కూడా డ్రైవర్స్ చేయించుకోవాల్సి రావడం శోచనీయమని, పిఎఫ్ లేదు, ఇఎస్ఐ లేదు ఇంత వెట్టి చాకిరీ ఎక్కడైనా ఉందా అని చెల్లబోయిన విమర్శించారు. క్లాప్ డ్రైవర్స్ న్యాయబద్ధ డిమాండ్లను పరిష్కరించాలని,వీరందరిని పర్మినెంట్ చేయాలని చెల్లబోయిన డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు రాజు, శివ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పట్టణంగా తాడేపల్లిగూడెంను తీర్చిదిద్దుతాం

- ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్
- రూ.2 కోట్ల 35లక్షలతో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : వైసీపీ ప్రభుత్వ పాలనలో తాడేపల్లిగూడెం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నిధులు రానివ్వకుండా అడ్డుకోవడంతో అనేక పనులు కుంటుపడ్డాయని నేడు ఆ పనులను తమ ప్రభుత్వం చేసేందుకు నడుం బిగించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆయన మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని 1వ వార్డు, 32 వార్డులలో పలు అభివృద్ధి పనులలో

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014, 2019 మధ్య మున్సిపల్ రిజర్వ్ స్థలమైన 1వ వార్డులో ఇండోర్ స్టేడియం, 32 వార్డులో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి మున్సిపల్ తీర్మానం చేసి శంకుస్థాపన చేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు నిర్లక్ష్యానికి గురైన ఈ రెండు పనులను నేడు యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు , వర్తనపల్లి కాశి, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి, పైబోయిన వెంకటరామయ్య, పాలూరి వెంకటేశ్వరరావు, కర్ణి గోపికృష్ణ, ముఖేష్, మద్దాల మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - గణపవరం: 16 తేదీ బుధవారం గణపవరం మండలంలో వరదరాజపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తాడేపల్లిగూడెం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. నరసింహామూర్తి మంగళవారం తెలిపారు. కొత్త లైన్ల ఏర్పాట్లు, పాత లైన్లు మరమ్మతులు చేస్తున్నందున గణపవరం ఆక్వా సర్వీసులగల రైతులకు, వెలగపల్లి, వరదరాజపురం, అర్థవరం, వల్లూరు, వాకపల్లి వీరేశ్వరపురం, ముగ్గళ్ళ, కొత్తపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులందరికీ ఉదయం 08 గంటల నుండి మధ్యాహ్నం 04 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

ఆప్కాస్‌పై విధి విధానాలు ప్రకటించాలి

- ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఏలూరు: ఆప్కాస్ పై ప్రభుత్వం తక్షణం విధి విధానాలను ప్రకటించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి డాంగే, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం యలగాడ శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ డాంగే, భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆప్కాస్ సమస్యను నివృత్తి చేయాల్సిన బాధ్యత అటు ప్రభుత్వంపై ఇటు అధికారులపై ఎంతైనా ఉందన్నారు. కొన్ని నెలల క్రితం ఆప్కాస్ రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రివర్గం తెలపడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గత నెల 11న విజయవాడలో మున్సిపల్ కార్మికులు మహా ధర్నా నిర్వహించిన తరుణంలో రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఆప్కాస్ పై మంత్రివర్గ ఉప సంఘం వేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, మంత్రివర్గ ఉప సంఘం ఏమి నిర్ణయిస్తుందో తెలియక ముందే ఆప్కాస్ రద్దు అవుతున్నట్లు వదంతులు వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరం మున్సిపల్ కార్మికుల అనుమానాలు తీర్చాల్సిన బాధ్యత

ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. ఇంజనీరింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ఏలూరు నగర సమితి సభ్యులు ఇంటి అశోక్,కాకాని సుబ్బారావు, ఎ. ప్రసాద్, ఫెడారి వంశీ, అల్లం పెద్దిరాజు, పొన్నాడ మల్లేశ్వరరావు, మాడుగుల జగదీష్, అంత రాజ్ లీల, ప్రసాద్, ఎస్.సతీష్, బంగారు లోకేష్,తంగెల ఉమా తదితరులు పాల్గొన్నారు.

రాజా శ్రీకాంత్‌కు ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్థానిక ఛత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగ అధ్యాపకులు జె. రాజా శ్రీకాంత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ తమ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో 16 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న జె.రాజా శ్రీకాంత్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు రావడం కళాశాలకు కూడా గర్వకారణం అన్నారు. నిరంతరాయం ఉద్యోగంలో విద్యార్థులకు తమ సేవలను అందిస్తూ కళాశాల అభివృద్ధికి పాటు పడే వ్యక్తులలో జె.రాజా శ్రీకాంత్ ఒకరని అలాంటి వ్యక్తికి జాతీయ స్థాయి ప్రతిభా అవార్డు లభించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని

అన్నారు. జె.రాజా శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయస్థాయి అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కళాశాలలో కానీ ఇతర విభాగాలలో కానీ విధులు సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యులు,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కూడా ప్రోత్సహించడం వల్లనే తాను జాతీయస్థాయి అవార్డును అందుకున్నానని అందుకు కుటుంబ సభ్యులకు కళాశాల, ప్రిన్సిపల్ డా.ఎన్ ప్రసాద్ బాబుకి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

మద్దికి హుండీ ఆదాయం రూ.1లక్షా 43 వేలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో స్వయంభువులై వెలిసిన మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, మొక్కులు చెల్లించు కున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంవద్ద మజ్జిగ, చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చుకొన్నారు. మంగళవారం ద్వారకా తిరుమల మండలం గొల్లగూడెంనకు చెందిన విజయదుర్గ భజన సమాజం వారిచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. మధ్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవలు, విరాళాల ద్వారా రూ. 1 లక్ష43 వేల328లు ఆదాయం సమకూరినట్లు, సుమారు 1,200 మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశామని దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన వివరించారు. దేవస్థాన పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు తగిన ఏర్పాట్లు చేశారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో గవరవరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు అధ్వర్యంలో రైతులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా

జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరమణ విచ్చేసి మాట్లాడుతూ ధాన్యం ను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని, రైతులకు అవసరమయ్యే గోనె సంచులు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చెల్లన్న దొర, వ్యవసాయ అసిస్టెంట్ అబ్రహం లింకన్, వీఆర్ఓ మధు, ముత్యాలరావు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కెఆర్‌ను సందర్శించిన ఢిల్లీ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అందించిన ప్రోత్సాహమే తమ ఉన్నతికి కారణమని ఢిల్లీ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్, భారత ఉపరాష్ట్రపతి పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్, ఎస్ ఆర్ కె ఆర్ పూర్వ విద్యార్థిని, సుమ మద్ద అన్నారు. మంగళవారం తను చదువుకున్న ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు, తన భర్త, కళాశాల పూర్వ విద్యార్థి,

శ్యాంసంగ్ ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ బి.అనిల్ కుమార్‌తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ఈసీఈ విద్యార్థులతో మాట్లాడుతూ తమ ఉన్నతికి కళాశాల అందించిన సహకారం ప్రోత్సాహం ఎంతగానో తోడ్పడిందని పేర్కొన్నారు. తన సోదరుడు ఎం. నీలాజలం ఎస్ ఆర్ కే ఆర్ లో ట్రిబుల్ ఈ ఈ చదివి అనంతరం ఢిల్లీ ఐఐటీలో పీజీ చేసిన తర్వాత కాంపిటేటివ్ పరీక్షల్లో విజయం సాధించి భీమవరంలో ఆదాయపు పన్ను శాఖ అధికారిగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె..వి..మురళీకృష్ణంరాజు, ఈసీఈ విభాగం హెడ్ డాక్టర్ ఎన్.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్ఠాకరమైన ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న తమకు విద్య నేర్పిన కళాశాలకు వచ్చి గురువులను కలిసి వెళ్ళటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఈసీఈ డిపార్ట్మెంట్ తరపున పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

విశాలాంధ్ర - కలిదిండి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ సాన మీనా సరస్వతీ తెలిపారు. మంగళవారం పడమటిపాలెం అంగన్వాడి కేంద్రం లో పోషన్ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భవతులు,

బాలింతలు, కిషోర బాలికలు, ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆకుకూరలు, పాలు, పండ్లు వంటి పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 6 నెలల నుండి 3 ఏళ్ళ పిల్లల తల్లులు విధిగా ఆకుకూరలు పాలు, పండ్లు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు ఏ సమయంలో వ్యాక్సిన్ వేయించుకోవాలో తెలుసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలపై కోరుకొల్లు సెక్టార్ సూపర్వైజర్ ప్రసున్న అవగాహన కల్పించారు. చిన్నారులకు భోజనం పెట్టేటప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శివ నాగరాజు, అంగన్వాడి టీచర్లు, పాము మంగతాయారు, శాంత కుమారి, కుమారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పెదవేగి: సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో మంగళవారం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సత్వరమే వారిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళల శాంతిభద్రతలతో పాటు వారి గౌరవాన్ని కూడా కాపాడటం ప్రభుత్వం ధ్యేయంగా ముందుకు వెళుతుంద న్నారు. ఇప్పటికీ కొందరు వైసీపీ నాయకులు సమాజంలో తప్పుడు సమాచారాలను పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా సోషల్ మీడియా వేదికగా కొంతమంది మహిళలను ఇబ్బంది పెడుతున్నారని వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యల్లో తపాలా కార్యాలయం

విశాలాంధ్ర - లింగపాలెం: ధర్మాజీగూడెం సబ్ తపాలా కార్యాలయంలో సౌకర్యాలు లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యాలయం పరిధిలో భోగోలు, కలరాయనగూడెం, కొత్తపల్లి,ే ఽ.గోకవరం, టి.సి.హెచ్.ఆర్.పాలెం, రంగాపురం, లింగపాలెం, మఠం గూడెంలో బ్రాంచి కార్యాలయాలు ఉన్నాయి. ధర్మాజీగూడెంలోని సబ్ తపాల కార్యాలయం పరిధిలో ప్రతి నెల దాదాపు రూ.2 కోట్ల నగదు లావాదేవీలు జరుగు తున్నాయి. ఇటీవల కాలంలో తపాలా కార్యాలయానికి వచ్చే వినియోగదారుల సంఖ్య పెరిగింది. ధర్మాజీగూడెంలో ప్రైవేటు వ్యక్తులకు అప్పులు ఇచ్చి దాదాపు రూ. 15 కోట్ల మేర ప్రజలు నష్టపోయారు. ప్రైవేటు వ్యక్తులకు నగదు ఇవ్వటం వల్ల వడ్డీ ఎక్కువ వస్తుందని ఆశపడి డబ్బులు ఇవ్వటంతో డబ్బు తీసుకున్న వారంతా ఎగనామం పెట్టారు. వీటి అనుభవాలను గుర్తించిన ప్రజలు తపాలా కార్యాల యంలో నగదు ఉంచటం వల్ల భద్రత, వడ్డీ కాస్త ఎక్కువ వస్తుందని భావించి తపాలా కార్యాలయంలో లావాదేవీలు చేస్తున్నారు. ఈ కార్యాలయాన్ని అద్దె భవనంలో నిర్వహించ డం వల్ల సౌకర్యాలు నామమాత్రంగానే ఉన్నాయి. గ్రామంలో తపాలా కార్యాలయ నిర్మాణం కోసం దాదాపు 20 సెంట్లు విలువ గల స్థలం కేటాయించారు. ఈ స్థలాన్ని నిరుప యోగంగా వదిలేశారు. ఈస్థలం ఊరి మధ్యలో ప్రధాన రహదారి పక్కన ఉండటంతో చెత్త,చెదారాన్ని వేయటానికి వినియోగిస్తున్నారు. విలువగల స్థలాన్ని నిరుపయోగంగా ఉంచటంపై తపాలా శాఖపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న తపాలా కార్యాలయంలో నెట్ సక్రమంగా పనిచేయకపోవడంతో నగదు లావా దేవీలు సక్రమంగా జరగక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెట్ సౌకర్యం లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. కార్యాల యంలో కనీసం సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. తపాలా కార్యాలయానికి కేటాయించిన స్థలంలో భవన నిర్మాణాలు చేస్తే అద్దె లకు తీసుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. దీనివల్ల తపాలా శాఖకు ఆదాయం వస్తుంది. అద్దె భవనంలో కార్యాలయాన్ని నిర్వహించే అవసరం ఉండదు. ఉన్నతాధికారులు శ్రద్ధచూపి సమస్యలను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

భీమవరంలో 'అక్కడ అమ్మాయి ... ఇక్కడ అబ్బాయి' చిత్ర యూనిట్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం ఏవిజి సినిమాస్ లో "అక్కడ అమ్మాయి .. ఇక్కడ అబ్బాయి' చిత్ర యూనిట్ సందడి చేసింది. హీరో ప్రదీప్, హీరోయిన్ దీపిక యూనిట్ సభ్యులతో ప్రేక్షకులతో మాట్లాడారు. ప్రతి చోట విశేష స్పందన లభిస్తుందని, ప్రేక్షకులకు నచ్చే ప్రతి చిత్రాన్ని చేస్తామని ప్రదీప్ అన్నారు. వారితో సెల్ఫీ లు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావర ణాన్ని కాపాడుకుందామని ది భీమవరం ట్యాక్సీ ఓనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధం దుర్గాప్రసాద్, కార్యదర్శి మోటుపల్లి వెంకటరావు అన్నారు. మంగళవారం భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ట్యాక్సీ ఓనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ తమ అసోసియేషన్ తరుపున ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం చేస్తామని, ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొడతామని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇప్పటికే దుకాణాల్లో తనిఖీలు చేపట్టి హెచ్చరికలు జారీ చేశామని, ఇక జరిమానాలు తప్పవని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం మన నైతిక బాధ్యత అని అన్నారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

పూర్తయ్యేనా? (1వ పేజీ తరువాయి)

విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఈ పాఠశాల పై శ్రద్ధ చూపక పోవడం పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే పాఠశాల మైదానంలో ఒక పక్క రెండు కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి నిధులతో క్రీడా వికాస్ కేంద్ర నిర్మాణం పూర్తి కాక నేటికీ క్రీడా కారులకు అందని ద్రాక్షగానే మిగిలి పోయింది. ఈ సమస్యలపై అధికారులు, నాయకులు దృష్టి సారించి పాఠశాల పునః ప్రారంభం అయ్యే లోపల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, BHUPATHIRAJU VENKATA BANGARA RAJU, S/O BHUPATHIRAJU SREE RAMA RAJU residing at D.No.27-4-14/3, Royal Avenue, Srirampuram, Sivaraopeta, Bhimavaram, West Godavari District - 534202, Andhra Pradesh. I have changed my Name from BHUPATIRAJU MADHU (Old Name) to BHUPATHIRAJU VENKATA BANGARA RAJU (New Name). Hence after all my documents and correspondence will be continue with my New Names as BHUPATHIRAJU VENKATA BANGARA RAJU.

CHANGE OF NAME

I, Bhupathiraju Rajyalakshmi, W/o Bhupathiraju Venkata Bangara Raju, resident address 27-4-14/3, Flat No.202, Royal Avenue Apartment, Bhimavaram, WG Dist, AP-534202. I have changed my name from Bhupatiraju Rajyalakshmi (old name) to Bhupathiraju Rajya lakshmi (new name). hence after all my documents and correspondence will be continue with my new name Bhupathiraju Rajyalakshmi.

పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

విశాలాంధ్ర -చింతలపూడి: మండలంలోని గ్రామపంచాయతీలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి పట్టణంలో విజేయం ఫంక్షన్ హాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులతో గ్రామాభి వృద్ధిపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సొంగ రాష్ట్ర కుమార్ మాట్లా డుతూ నాలుగు మండలాల అభివృద్ధి పై ప్రతి ఒక్క అధికారి శ్రద్ధ వహించాలన్నారు. గ్రామ పంచాయతీల్లో , పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చేయాలని, నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. అధికారులు స్థానికంగా ఉన్న కూటమి నాయకులతో కలిసి పనిచేయాలన్నారు.

ఎప్పుడూ సమీక్ష సమావేశం జరిగిన పూర్తి సమాచారంతో రావాలని,పనిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల అధ్యక్షులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కాపాడుకోవాలి (1వ పేజీ తరువాయి)

భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత దేశ ప్రజలందరిపై ఉందని పిలుపునిచ్చారు. మోడీ మతతత్వ పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నాడని పేర్కొన్నారు. 1947 ముందు హిందూ, ముస్లింలు చంపుకున్నారని అలాంటి పరిస్థితులను మోడీ మరల తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులు కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఏ వస్తువు కొనాలన్నా ధర ఆకాశాన్ని అంటుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపట్నం కార్యదర్శి కోన గొల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమరాని శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సమితి నాయకులు సన్నపాల శ్రీను, అత్తమూరు కార్యదర్శి ఉండి వీరభద్రం, చిలుకూరు కార్యదర్శి సూరి బాబు, జంగాల శాఖ కార్యదర్శి వీరన్నపల్లి పెద్దులు, బైరెడ్డి వెంకటరావు, పత్తివాడ నరసింహా మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మామిడిశెట్టి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

కీలకపాత్ర (1వ పేజీ తరువాయి)

పెట్రేగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ ఎస్ ఎస్ ద్వారా దేశానికి పెను ప్రమాదం పొంచి వుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలీ రూ.700 ఇవ్వాలని కోరారు. చట్టంలో పొందు పరచిన విధంగా పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సరఫరా చేయాలన్నారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు జరిగేలా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలన్నారు. కోనేరు రంగారావు భూమిని కమిటీ సిఫార్సులు అమలు చేయాలని ఆయన కోరారు. భూమి లేని పేదలకు కుటుంబానికి హెక్టారు చొప్పున పంపిణీ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, పాపారావు,పులి సత్యనారాయణ,పొదిల సుందరం,చవటపాం బాల శౌరీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 కి అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు, 2024-25 సంవత్సరంలో బ్యాక్లాగ్ పాస్ అయిన విద్యార్థులు డిగ్రీలో అడ్మిషన్ పొందవచ్చని కళాశాలలో బిఏ, బీకాం,బీఎస్సీలలో ఐదు కోర్సులు ఉన్నాయనీ,విద్యార్థులు తాము ఇంటర్లో చదివిన మార్కుల ఆధారంగా,సబ్జెక్ట్ ఆధారంగా వారికి ఇష్టం వచ్చిన గ్రూపు ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఈ కింది ఫోన్ నెంబర్ 79010 56668 దేవా జూనియర్ అసిస్టెంట్ సంప్రదించవచ్చని ఆమె కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

ఐకమత్యంతో హక్కులు సాధ్యం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఎస్.సి, ఎస్.టి, బి.సి.వర్గాలు ఐకమత్యంతో ఉంటే తమ హక్కులు సాధించుకోవటం సులభతరమవుతుందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. మంగళవారం కొయ్యలగూడెం కృపా సన్నిధి ఆవరణలో పాస్టర్స్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సమావేశం బొగ్గవరపు బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్ ,ప్రముఖ విద్యా వేత్త అలుగు ఆనంద శేఖర్, హెూప్ మినిస్ట్రీస్ అధినేత గెద్దం ఝాషువా మాట్లాడారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని హక్కులు పొందటానికి ఉద్యమాలు చేయవలసిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్త పరిచారు. దళితులు , క్రైస్తవులు అని వీడి విడిగా ఉండకుండా చూడాలని తెలిపారు. ఎస్.సి,ఎస్.టి,బి.సి వర్గాలు ఐకమత్యంతో ఉంటే తమ హక్కులు సాధించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో టివిఎన్ స్నేహన్, పాల్ అన్న, కోటిపల్లి బెంజిమెన్, జీవన్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సత్కారం

విశాలాంధ్ర - కడియం : కడియం ఏవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లస్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపిసి చదువుతున్న జ్యోతుల మహేశ్వరి 1000 మార్కులకు 954 మార్కులతో మండల ప్రథమ స్థానం, సత్యవాడ ఝాన్సీ 934 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ, పిజీటీలు విద్యార్థినులను సత్కరించారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

విపత్తుల నివారణ పై శిక్షణ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : విపత్తుల రిస్క్ మేనేజ్మెంట్ అనే అంశంపై తాళ్లపూడి మం డల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. విపత్తుల ప్రమాదాన్ని అంచనా వేయడం, వాటిని తగ్గించడం, విపత్తుల నుండి సంభవించే నష్టాలను తగ్గించ దానికి లేదా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవటం గురించి రెవెన్యూ తో సహ సంబంధిత శాఖ అధికారులకు వివరించారు. ట్రైనీగా పశు సంవర్ధక శాఖ ఏడి రవివర్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి.బి.వి.రమణ, ఇంచార్జి తహశీల్దార్ మోహన భారతి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఈ సూర్యభాన్, వ్యవసాయ శాఖ అధికారిణి రుచిత, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు శిక్షణ సమావేశాలు కొనసాగుతాయన్నారు.

పలుచోట్ల వర్షం
మామిడి, జీడి మామిడి పంటలకు నష్టం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : జిల్లాలో మంగళవారం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం పొడిగా ఉండి ఎండలు కాసినప్పటికీ మధ్యాహ్నం 12 గంటలు దాటిన తరు వాత వాతావరణంలో మార్పు చోటుచేసుకుంది. ఒక సారిగా చల్లగాలు వీచాయి. రాజమండ్రి సిటీలో చిరు జల్లులతో కూడిన వర్షం పడింది. జిల్లాలోని రాజమండ్రి రూరల్, రాజానగరం, రంగంపేట,కోరుకొండ, సీతానగరం, గోక వరం మండలాల్లో ఈదురు గాలులు వీయడంతో రైతులకు కొంత నష్టం వాటిల్లింది. రెండు రోజులుగా సాయింత్రం సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుండటంతో మామిడి, జీడి మామిడి రైతులకు నష్టం చేకూర్చుతుందని చెప్పున్నారు.ఈ అకాల వర్షాల వలన మామిడి కాయలు, జీడి మామిడి రాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఈ ఏడాది దిగుబడి బాగా తగ్గిపోయిందని, సకాలంలో పూత రాకపోవడం, వాతావరణం అనుకూలించక వచ్చిన పూత రాలిపోవడంతో దిగుబడి పెద్దగా లేదని రైతులు చెప్పున్నారు. ఇటీవల మూడు రోజుల నుండి ఈదురు గాలులతో కూడిన వర్షాలు వలన మిగిలిన పంట కూడా చేతికి వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు.

సామాజిక మాధ్యమ వివాదంపై కేసు నమోదు



విశాలాంధ్ర - సీతానగరం : సామాజిక మాధ్యమంపైన వాట్సాప్లో పెట్టిన మెసేజ్పై అంబేద్కర్ జయంతి రోజున సీతానగరం గ్రామంలో చెలరేగిన వివాదం పై ఎస్ఐ రామ్ కుమార్ కేసు చేశారు. దీనిపై రాజమ హేంద్రవరం క్రైమ్ సీఐ కె శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో రాపాక గ్రామ పంచాయితీ చెందిన ఈ సం దీప్ కుమార్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వాట్సప్ లో అంబేద్కర్ సంబం ధించి స్టేటస్ పెట్టుకొన్నారని అన్నారు. దానిని సీతానగరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నవ్వుతున్న మెసేజ్ పెట్టడంతో రాపాక గ్రామానికి చెందిన ఆరుగురు రెండు ద్విచక్ర వాహనాల పై వచ్చి అడగగా రెండు దళిత వర్గాల మధ్య తోపు లాట దారితీసింది. ఈ తోపులాటలో కొందరికి గాయాలు కావడంతో 108 ద్వారా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన సంగతి అందరికీ తెలిసిందే. దీనిపై పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేసి ఈ సంఘటనకు బాధ్యులు అయినా ఏడుగురు పై ఎస్ ఐ రామ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ రామ్ కుమార్ మాట్లాడుతూ యువత అనవసరమైన గొడవల్లో తల దూర్చి తమ భవిష్యత్ను పాడు చేసుకోవద్దు అని అన్నారు.

రీసర్వే పనులకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలి

విశాలాంధ్ర- దేవరపల్లి : రీసర్వే పనులకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని ప్రతి రైతుకు నోటీసు ఇవ్వటం జరుగుతుందని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం చిన్నాయ గూడెంలో మంగళవారం గ్రామ సచివాలయం వద్ద ఈ సర్వే పై రైతులతో నిర్ధారణ అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ప్రతి మండలంలో 2 నుండి3 గ్రామాలలో రీసర్వేయకు పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని సర్వే పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతులు అభ్యంతరాలు ఉంటే మం డల సర్వేయర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. చిన్నయ్య గూడెంలో దాదాపు 5 వేల ఎకరాలు భూమి ఉందని జమీందారీ భూమి కావటం వలన సర్వే పనులు అన్ని కోణాలలో దృష్టి పెట్టి చేయటం జరుగు తుందని ఆయన వెల్లడించారు. అడంగల్ పట్టాదారు పాసుపుస్తకం డాక్యుమెంట్ ఆధారాలతో సర్వే పనులు చేయడం జరుగుతుందని ఎకరానికి ఐదు సెంట్లు కంటే ఎచ్చు తగ్గులు ఉంటే సరి చేయటం జరుగుతుందని అన్నారు. జిల్లా సర్వేయర్ మాట్లాడుతూ సహకరించాలని సర్వే పనులు వంద రోజుల్లో పూర్తి చేశామని అన్నారు. ఐ ఎస్ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనవరి 4న గ్రామంలో భూమి రిసర్వే పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి అన్నారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ ఎం శ్రీనివాస్ సర్పంచ్ దెక్కపాటి జ్యోతిరాణి వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గెడా మురళి అజిత్ కుమార్ రైతులు పెన్మమనేని మధు మోహన్ చిలకా రాజేష్ అబ్బిన సురేంద్ర కాట్రగడ్డ శ్రీనివాస చౌదరి గన్నమణి సురేష్ గడ రామ నర్సింహారావు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పెదపూడి మండలం సంపర, ముక్తేశ్వరంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించే నాలుగు సిసి రోడ్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సంపరలో ఎంజిఎన్ఆర్ జిఇఎస్ నిధులు 4 లక్షల10 వేలతో నిర్మించిన రెండు గోకులాలను ప్రారంభించారు. తదానంత రం సంపరలో 4లక్షల వ్యయంతో నిర్మిం చిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై ముందస్తు చర్యలు

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రకృతి విపత్తులపై ముందస్తు చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ పకృతి విపత్తుల ఆంధ్రప్రదేశ్ విపత్తి ప్రమాద నివారణ సంస్థ వారిచే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ పకృతి విపత్తుల వలన జరిగే నష్టం రాకుండా అడ్డుకోవాలని వస్తే ఎలా నివారించాలి దానికి తగిన సూచనలు వివరించారు. ప్రజలు విపత్తుల నుండి జాగ్రత్తగా ఉండాలని వాటిని ఎదుర్కోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం శ్రీనివాస్, ఈవోపీఆర్డి రాజారావు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బీరు ఫ్యాక్టరీ పైప్లైన్ పనులపై ఆర్డీఓకు పిర్యాదు

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం గజ్జరం నుండి సగ్గొండకు వెళ్లే మార్గంలో రోడ్డుకు అతి సమీపంలోని బీర్ ఫ్యాక్టరీకి జరుగుతున్న వాటర్ పైప్ లైన్ నిర్మాణం ఎటువంటి అనుమతులు లేకుండా జరుగుతున్నాయని జిల్లా వైకాపా ఎస్సి సెల్ అధ్యక్షులు సాలి వేణు ఆరోపిస్తూ కొవ్వూరు ఆర్డీఓ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. జరుగుతున్న పైపైన్ నిర్మాణం ఆరా అండ్ బి రోడ్డు వెంట ఓ ప్రక్కగా నడువుతున్నారు. దీనికోసం తీసిన గోతులు వల్ల వర్షాకాలంలో నేల దిగుబడి, ఇటుగా వెళ్లే భారీ వాహనాలు ప్రమాదలకి గుర య్యే అవకాశం ఉందని, గతంలో ఎన్నోసార్లు అక్కడే లారీలు దిగబడి చాలా ఇబ్బందులు పాలయ్యారని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు.

విపత్తుల సమయములో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గోపాలపురం : వాతావరణంలో ఎదురవుతున్న పెను మార్పుల కారణంగా విపత్తుల సమయములో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాస్టర్ ట్రైనర్ ఎంఈఓ జి శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పలు శాఖల సిబ్బందికి విపత్తుల నిర్వహణ ఆ సమయములో ఎదుర్కోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సును తహసిల్దార్ కే అజయ్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మాస్టర్ ట్రైనర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే ఇండియన్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా ఆయా ప్రాంతాలలో వాతావరణ పరిస్థితులను సాటిలైట్ ద్వారా సేకరించి సెల్ఫోన్లకు ఎస్ఎంఎస్ పంపుతుందని గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ప్రజలు చెట్ల క్రింద గాని కరెంటు పోల్స్ వద్ద గాని ఉండరాదని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీబీవీఎస్ శ్రీనివాస్, ఎంఈఓ 2 వీరభద్రరావు పలు శాఖల సిబ్బంది ఐ సి డి ఎస్ సిడిపిఓకే నాగలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బంగారయ్య పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జి నర్సరీ సందర్శన

విశాలాంధ్ర - కడియం :మండలంలోని కడియపులంక శివంజనేయ నర్సరీని, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి మల్లికార్జునరావు సతీసమేతంగా సందర్శిం చారు. నర్సరీ అధినేత మల్లు పోలా రాజు మొక్క ను ఇచ్చి స్వాగతం పలికారు.

వెండి వింజామరలు అందజేత

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో కొలువైవున్న శ్రీ గౌరీ సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి సేవకు వినియోగించే వెండి వింజామరలు పల్లంట్ల గ్రామస్తులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయం అర్చకులు దీక్షిత శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు, అలంకరించి వింజామరలుతో స్వామివారికి సేవ నిర్వహించారు . అనంతరం బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా నిర్మించిన ఆలయాలు కాశి నుండి వింజమరలు తయారు చేయించి ఆలయాలకు అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంత ఆలయాలు నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొర్లపాటి సుబ్రమణ్యం, భక్తులు కొర్లపాటి వెంకట శివరామకృష్ణ, బలుసు మంగాయమ్మ పాల్గొన్నారు.

జగ్గిరెడ్డికి సర్పంచ్‌ల అభినందనలు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులుగా మాజీ ఎంఎల్ఏ "చిర్ల జగ్గిరెడ్డి"కి ఉప్పలగుప్తం సర్పంచ్, సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, మునిపల్లి గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, అమలాపురం మున్సిపాలిటీ 29వ కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోలిమాటి రామకృష్ణ, మధుర రమేష్, మట్ట రాము, మధుర ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకునేందుకు అవకాశం కల్పించిందని ఎంపీడీవో ఎం అనుపమ పేర్కొన్నారు. లబ్ధిదారులు మే 10 వరకు ఆన్లైన్లో తమ అప్లికేషన్లను దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, కుల ఆదాయ ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ సర్టిఫికెట్, సంబంధిత డాక్యుమెంట్లను జత చేసి అందజేయవలసి ఉంటుందన్నారు. కారు, ఆటో, ఫార్మసీ, పీచు పరిశ్రమ, అల్లికలు వంటి యూనిట్లకు కార్పొరేషన్ రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాగుమల్లి మణికంత, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, సూరపురెడ్డి నరేష్, కురుమళ్ళ నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్, డ్రిల్ మాస్టారు, కనకరాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీకేంద్రాలకు ఫ్రిజ్‌లు అందజేత

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలకు ఫ్రిజ్‌లు అందజేశారు. ఆయన సొంత నిధులతో సుమారు 40వేల రూపాయల విలువైన ఈ ఫ్రిజ్‌లను మంగళవారం అంగన్వాడిలకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, ఇతర సామాగ్రిలను భద్రపరుచుకునేందుకు ఈ ఫ్రిజ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుంధతి, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, చంటి బిడ్డ తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు జస్టిస్

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలం మందపల్లి వేంచేసి ఉన్న ప్రముఖ ప్రసిద్ధిగాంచన మందేశ్వర శనేశ్వర స్వామి ఆలయాన్ని హైకోర్టు జస్టిస్ మల్లికార్జునరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆయన కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు తైలాభిషేకం నిర్వహించారు. ఆయనకు ఆలయ స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదములను అందజేశారు.

పేదల పాలిటి పెన్నిధి సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : పేదల పాలిట పెన్నిధి, పేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. 58 మందికి 4323943లు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆత్రేయపురం మండలంలో అంకంపాలెం, ఆత్రేయపురం, లొల్ల, మెర్లపాలెం, నార్కెడిమిల్లి, ర్యాలి, వెలిచేరు, గ్రామాలకు చెందిన వారికి చెక్కులు మంజూరు అవగా, వాటిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పంపిణీ చేశారు. పేదలకు ఆదుకోవడంలో గాని, అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కరటూరి నరసింహారావు సెంటర్ డెల్టా వైస్ చైర్మన్, తదితరు కూటమి నాయకులు పాల్గొన్నారు.

దారి లేక అవస్థలు పడుతున్నాం

- 3 నెలలు అవుతున్నా పూర్తవని రోడ్డుపనులు
- దారిలేక అవస్థలు పడుతున్న గ్రామస్థులు

విశాలాంధ్ర - జగ్గంపేట : మేము ఇంటి నుండి బయటకు వెళ్ళేందుకు దారిలేక 3 నెలలుగా అవస్థలు పడుతున్నామని రామవరం గ్రామానికి చెందిన జక్కే సురేఖ పేర్కొంది. రామవరం హైవే నుండి పోలవరం కాలువ వరకు సుమారు రూ.84 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఆ రోడ్డు పనులు మొదలు పెట్టి 3 నెలలు కావస్తోంది. ఐతే ఆ రోడ్డుకు ఎక్కడిక్కడ అడ్డంకులు ఎదుర య్యాయి. ఆ అడ్డంకులను ఎదుర్కొంటూ చాలా వరకు కాంట్రాక్టర్ రోడ్డు పూర్తి చేశారు. సుమారు 30 మీటర్లు సురేఖ ఇంటి ముందు నిలిచిపోయింది. దాంతో ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడింది. మా ఇంటి ప్రక్క స్థలం వారితో ఇబ్బందులు ఉంటే అక్కడ నిలిపితే సరిపోయేదని కానీ మా ఇంటి ఎదుట కూడా నిలిపివేశారన్నారు. దాంతో కనీసం మా ఇంటికి వాహనం వెళ్ళే దారిలేక హైవే వద్ద వాహనాన్ని పెట్టుకుని అక్కడకు నడిచి వెళ్ళాల్సి వస్తోందన్నారు. నష్టపరిహారం కోసం నిలిపి వేసిన మా ప్రక్క స్థలం వారికి ఆ పరిహారం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఐనా రోడ్డును పూర్తి చేసేందుకు అధికారులు ఇంకా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. వెంటనే రోడ్డును పూర్తి చేసి ఇబ్బందులను తొలగించాలని ఆమె అధికారులను కోరారు. ఈ విషయమై అర్ అండ్ బి ఏఈ సాయి కిరణ్‌ను వివరణ కోరగా మరో మూడు రోజుల్లో రోడ్డు పూర్తి చేస్తామని చెప్పారని అన్నారు.

ఆదిత్య ఫార్మసీ విద్యార్థుల ఆధ్వర్యంలో పోషన్‌పక్వాడ

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని గోరింట గ్రామంలో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాకె రవి శంకర్ తెలియచేసారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థిని, విద్యార్థులు గోరింట అంగ న్వాడి సెంటర్లో బాలింతలకు, గర్భిణీలకు చిన్న పిల్లల తల్లులు, పిల్లలకు పోషకాహార విలు వలు గురించి వివరించారు. పాలిచ్చే తల్లులు, గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులకు మంచి ఆహా రం తీసుకోవడం ద్వారా బిడ్డకు సరైన పోషకాహారం అందించిన వారమవుతాం అని, చంటి పిల్లలకు పాలు విడిచే వరకు సరైన ఆహారం తల్లి పాల ద్వారా అందు తుంది అని, రోగ నిరోధక శక్తిని పిల్లల్లో పెంచిన వారమవు తాము అని కూడా వివరిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో బలాన్ని, రోగ నిరోధక శక్తిని కలిగిస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ సూపర్వై జర్ చంద్రకళ, అంగ న్వాడీ టీచర్ వీరలక్ష్మి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ ఉండవల్లి రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ప్రోగ్రాం లో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి ప్రశాంతి, ఎస్ , ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నిత్యావసరాలు, ఫ్యాన్లు పంపిణీ

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ జయం తి పురస్కరం చుకొని అమలా పురం పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్లో విద్యార్థులకు భారతీయ స్టేట్ బ్యాంకు రీజి నల్ కార్యాలయం వారు సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా హాస్టల్ విద్యార్థులకు సీలింగ్ ఫాన్స్, నిత్యవసర వస్తువులను ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఏంవివి ఎమ్ కృష్ణ పంపిణీ చేశారు. మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంకు తరపున సహాయ సహకారాలు ఫ్యాన్లు, వాటితో పాటు నిత్యవసర వస్తువులను పిల్లలకు అందించామన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ సందీప్ సాగర్ పాల్గొన్నారు.

వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు స్వామివారి వసంత మండపంలో కళ్యాణం, అష్టోత్తర పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. చందన సరాపుడైన వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఈ ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విశాఖపట్నం, గాజువాక వాస్తవ్యులు నూక వెంకట గణేశ్వరరావు, జ్యోతి గణేష్ కుమార్, నూకనాయుడు, నానాజీ, సత్తిబాబు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.50,117/-లు అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు చేతుల మీదుగా స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని అందరూ ఖండించాలి : ముద్రగడ

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండతో జరిగిన అవమానాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని గిరిబాబు తీవ్రం గా ఖండించారు. మంగళవారం ఆయన మీడియాకు విడు దల చేసిన ప్రకటన చేశారు. కులమతాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్‌ను అవమానించ డం దారుణమన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఇటువంటి దుశ్చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనకు బాధ్యులైన వారు ఎవరైనా అరెస్టు చేసి కఠినంగా ంచాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసుల విచారణకు వైసిపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

సారాబట్టీలపై ఎక్సైజ్ దాడులు

- 1200 లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం,
- 48 లీటర్ల సారా స్వాధీనం, - నలుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలోగల అల్లూరు మన్యం జిల్లా రంపచోడవరం, అడ్డతీగల మండలం గొంటెదుపాలెంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించగా 1200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనంతరం ప్రత్తిపాడు మండలంలోని తోటపల్లి, ఒమ్మంగి, చిన్నశంకర్లపూడి గ్రామాలలో దాడులు నిర్వహించగా తోటపల్లి గ్రామంలో తెల్ల గణేష్ అనే వ్యక్తిని 10 లీటర్లు నాటు సారాతో అలాగే ఒమ్మంగి గ్రామంలో నార్లంక వరలక్ష్మి అనే మహిళ వద్ద 12 లీటర్లు నాటు సారా, చిన్న శంకర్లపూడి గ్రామంలో మానూరి నాగ వెంకట దుర్గా అనే వ్యక్తి వద్ద 25 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని అలాగే మానూరి నాగ వెంకట దుర్గా అనే అతనికి సారా సప్లై చేసే పెద్ద శంకర్ల పూడి గ్రామానికి చెందిన కోట సూర్య ప్రకాష్ రావు అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు ఎక్సైజ్ సిబ్బంది తెలియజేశారు. అలాగే శంఖవరం మండలంలో ముగ్గురుపై 128 బిఎన్ఎస్ఎస్ ప్రకారం శంఖవరం తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి హాజరు పరిచినట్లు ప్రత్తిపాడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శివ ప్రసాద్ తెలియజేశారు. ఈ దాడుల్లో కాకినాడ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వి రేణుక, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె జయ మౌనిక, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు ఇంద్రజిత్, ఈఎస్ఎఫ్ రంప చోడవరం సిబ్బంది శ్రీధర్, ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై పి వంశీరాం సిబ్బంది కెవి స్వామి, అలాగే ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది ఈ దాడుల్లో భారీ స్థాయిలో పాల్గొన్నారు.

కూపర్ భాను అంబేద్కర్‌కు కలెక్టర్ సన్మానం

విశాలాంధ్ర - కాకినాడ : అనాధ మృతదేహాలను ఉచితంగా స్వయంగా అంత్యక్రియలు చేసే అందరికీ ఆదర్శం నిలిచిన కూపర్ భాను అంబేద్కర్‌ను కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అధికారులతో కలిసి ఘనంగా సత్కరించి ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అనాధ మృతదేహాలను ఉచితంగా స్వయంగా అంత్యక్రియలు చేయడం చాలా సహసంతో కూడిన పని అని, ఇటువంటి సేవా దృక్పథంతో పనిచేయడానికి ఎంతో పెద్దమనసు ఉంటేనే తప్ప ఇటువంటి కార్యక్రమాలను చేయలేరని ఈ సందర్భంగా అంబేద్కర్‌ను కొనియాడారు. ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురితమైన అతడే ఆ నలుగురు అనే క్యాప్షన్‌తో కూపర్ భాను అంబేద్కర్ గురించి ఒక వార్త ప్రచురితమైందని ఆ వార్తను చూసిన వెంటనే అతనిని సత్కరించాలని సంకల్పించు కున్నానని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణంలో ఉంటూ భార్య ఇద్దరు కుమారులు ఉన్న అంబేద్కర్ కాకినాడ సమీప ప్రాంతాలలోని అనాధ మృతదేహాలను స్వయంగా అంత్యక్రియలు చేయడం అంటే పెద్ద సాహసమని కలెక్టర్ అన్నారు. సమాజంలో అందరికీ ఆదర్శప్రాయమైన పని చేస్తున్న అంబేద్కర్‌ను ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూపర్ అంబేద్కర్ యొక్క కుటుంబ సభ్యులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్వేషాలను సృష్టించడమే వైసీపీనేతల పని

విశాలాంధ్ర - కొత్తపేట : మత విద్వేషం రెచ్చగొట్టేలా టీటీడీ గోమరణాలపై భూమన అసత్య ప్రచారం. చేస్తున్నారని ఇది వైసిపి నేతలకు తగదని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి విమర్శించారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానం పై టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అసత్యప్రచారాలు చేయడం చూస్తున్నాం. దేవతలతో సమానంగా భావించే గోమాతలపై అసత్య ప్రచారాలు చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా కుట్రలు జరుగుతున్నాయి. గోసాలలో వృద్ధాప్యం, డెలివరీ, ఇతర వ్యాధులతో చనిపోయే ఆవులు ఉంటాయి. వైసీపీ నేత ఎక్కడో చనిపోయిన ఆవులు ఫోటోలు చూపించి టీటీడీపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ కులాల మధ్య వివాదాలు సృష్టించడమే వైసీపీ నేతలు నైజంగా మారిందన్నారు. వివాదాలు సృష్టించడమే పనిగా పెట్టుకున్నా రవ విమర్శించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, పల్లి ఏసు, కముజు గంగాధర్ తదితరులు ఉన్నారు.

శంఖవరంలో అంబేద్కర్‌ను అవమానించడంపై పోలీసు అధికారులతో దర్యాప్తు చేయించాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించడం దారుణమైన చర్యగా వైసిపి నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి దేశవ్యాప్తంగా ఘనంగా జరిగిన రోజు రాత్రే ఆయన్ను అవమానించడం బాధాకర విషయం అన్నారు. జరిగిన తప్పిదం వెనుక ఏ పార్టీకి చెందిన వారున్నా వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి పోలీస్ అధికారిని నియమించి దోషులు ఎంతటి వాళ్ళయినా కఠినంగా శిక్షించాలన్నారు.

వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చిర్ల జగ్గిరెడ్డి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో వాడపల్లి గ్రామంలోని కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జివారి కోర్టు

G.W.O.P. 7/2025

బిట్వీన్
మెరుగు విజయలక్ష్మి, భర్త: నూకరాజు (లేటు)
వయస్సు 35 సంవత్సరాలు, డోర్.నెం: 48-4-22, రామాలయం వీధి, గోగుధణయ్యపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ - **పిటిషనర్**

And

Nil - రెస్పాండెంట్

పై నెంబర్ కేసులో **1) మెరుగు ధనుష్ శ్లోక్, 2) మెరుగు లక్ష్మీ శ్రీరామ్, 3) మెరుగు జయ సత్య దుర్గేష్,** తండ్రి నూకరాజు, వార్లు మైనర్లు అయినందున వీర్లకు గార్డియనుగా వీరి తల్లిగారైన మెరుగు విజయలక్ష్మి (పిటీషనర్) ని అప్పాయింటు చేయించమని, పిటీషన్ షెడ్యూల్ దాఖలా ఆస్తిని సదరు మైనర్ యొక్క బెనిఫిట్స్ నిమిత్తం గార్డియను అయిన మెరుగు విజయలక్ష్మి గారు అమ్ముటకు శ్రీకోర్టు వారి పర్మిషన్ ఇప్పించమని దఖలు చేసిన పై నెం. కేసులో ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల పై కోర్టు వారి యెదుట **01-05-2025వ సం॥ తేదీన పగలు 10.00 గం॥ ని॥లకు** హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపవలెను, లేని యెడల మేము పరోక్షముగా తీర్మానించబడుతుంది అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సబ్-రిజిస్ట్రీలో చేరిన కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ సిటీ, వార్డ్ నెం: 28, బ్లాక్ నెం: 48లో 47.50 చ.గ.లు లేక 39.71 చ.మీలు ఖాళీ స్థలం, అస్సెస్మెంట్ నెం : 1060104673 , డోర్ నెం: 48-4-22కు **హద్దులు: తూర్పు :** 12.0 FT (or) 3.65 mts నీలపల్లి సత్యవేణి గారి ఇల్లు, **పడమర:** 12.0 FT (or) 3.65 mts రోడ్డు. **దక్షిణం :** 35.6 FT (or) 10.81 mts బొంధు కొండలరావు గారి ఇల్లు. **ఉత్తరం:** 35.6 FT (or) 10.81 mts మెరుగు రామకృష్ణ గారికి మరియు ఇతరులకు విక్రయించిన స్థలం. సదరు హద్దుల మధ్యస్థమైన 47.50 చ.గ.లు లేక 39.71 చ.మీలు ఖాళీ స్థలం.

అంగాడ సత్యరాఘవేంద్ర
మందపాటి వెల్కప్రవీన్, న్యాయవాదులు
దుగ్గిరాలవారివీధి, కాకినాడ
సెల్ : 8886888844.
కాకినాడ, తేది : 14-4-2025

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASECC, రాజమండ్రి (05254), రాజమహేంద్రవరం
తూర్పుగోదావరి జిల్లా

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SAFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంటరూల్స్ 2002 లోని రూల్8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: ఋణగ్రహీత : **శ్రీమతి బందారు దేవీ మాణిక్యాంబ, భర్త :** కొండలరావు, డోర్‌నెం. 1-178, కోర్టు వద్ద, కొత్తపేట, తూర్పుగోదావరి జిల్లా. **హామీదారులు : శ్రీ బందారు కొండలరావు,** తండ్రి : భగవంతుడు, డోర్‌నెం. 3-113/1, వాడపాలెం, కొత్తపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (**HTL.Account No. 62166938854 62258636983)**

సర్/ మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్ ని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేదీ.13-12-2024న జారీచేసినడిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేదీ.31-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. **4,12,891/- (నాలుగు లక్షల పన్నెండువేల ఎనిమిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది. 19-6-2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ ని రూలు 8(1) ప్రకారం అధికృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 05-3-2025**న స్వాధీనంచేసుకున్నారుసదరు స్వాధీనతనోటీసును **తేది. 11-03-2025** న **ఇంగ్లీష్-టైమ్స్ ఆఫ్ ఇండియా మరియు తెలుగు డైలీ** - విశాలాంధ్ర దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది..

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేదీ.**31-12-2024**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీనుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలంకొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తివివరములు

శ్రీమతి బందారు దేవి మాణిక్యాంబ, భర్త : కొండలరావు. తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట మండలం, వాడపాలెం గ్రామం, 3వ వారుడికొత్తపేట ఎస్.ఆర్.వో., జిరాయితీ డ్రై, ఆర్.ఎస్.నెం. 36-3, 117 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్‌నెం. 3-113/1 ఉన్న ఆర్.సి.సి. బిల్డింగ్‌గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తునకు **సరిహద్దులు : తూర్పు:** జాయింట్ రహదారి 50' **దక్షిణం :** పప్పుల సత్యనారాయణ మూర్తిగారి ఇల్లు మరియు గోడ 21' **పడమర :** పప్పుల రామన్న గారి ఇల్లు మరియు భూమి, **ఉత్తరం:** పంచాయితీ రోడ్ 21'

తేది : **15-4-2025** అధీకృత అధికారి
ప్రదేశము : రాజమహేంద్రవరం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.A. 391/2024 in O.S.1014/2024

Between:
Smt. Swarnapu Satyavathi
...Petitioner/Plaintiff
And
Sri Akasapu Sattibabu
...Respondent/Defendant

NOTICE

To,
R-1: Sri Akasapu Sattibabu, S/o. Suryanarayana, Hindu, aged about 45 years, Business, (Sri Padma Sweet Shop) R/at D.No.4-2, Rajolu Road, Bommuru Centre, Rajamahendravaram.
R-2: Smt. Akasapu Padmavathi, W/o. Sattibabu, Hindu, aged about 40 years, Business, (Sri Padma Sweet Shop) R/at D.No.4-2, Rajolu Road, Bommuru Centre, Rajamahendravaram.

Please take notice that the above named petitioner / plaintiff has instituted the above I.A. against both of you and the I.A. stands posted to **01-05-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-05-2025 at 10:30 A.M** in the above Court, failing which the petition will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M. SANDHYA, Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.1014/2024

Between:
Smt. Swarnapu Satyavathi
...Plaintiff
And
Sri Akasapu Sattibabu...Defendant

SUMMONS

To,
D-1: Sri Akasapu Sattibabu, S/o. Suryanarayana, Hindu, aged about 45 years, Business (Sri Padma Sweet Shop) R/at D.No.4-2, Rajolu Road, Bommuru Centre, Rajamahendravaram.
D-2: Smt. Akasapu Padmavathi, W/o. Sattibabu, Hindu, aged about 40 years, Business, (Sri Padma Sweet Shop) R/at D.No.4-2, Rajolu Road, Bommuru Centre, Rajamahendravaram.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you and the suit stands posted to **01-05-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-05-2025 at 10:30 A.M** in the above Court, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M. SANDHYA, Advocate
Visakhapatnam.

మోదీకి దేశ ప్రయోజనాలు పట్టవా...

– సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

విశాలాంధ్ర – భీమవరం : ట్రంపు తన దేశ ప్రయోజనాలే ముఖ్యమని ఘంటాపథంగా చెపుతుంటే దేశభక్తుడని చెప్పుకునే ప్రధాని మోడీకి మన దేశ ప్రయోజనాలు పట్టవా అని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. ట్రంపు అమెరికా సుంకాల నుండి ఆక్వారంగాన్ని కాపాడాలని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడు శాతం ఉన్న సుంకాన్ని 26 శాతానికి ప్రకటించడంతో రొయ్యల రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. ఆక్వా రైతుల పెట్టుబడి ఖర్చులపై ప్రభుత్వం రిలీఫ్ ప్యాకేజీని ప్రకటించాలని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆక్వారంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 60 వేల కోట్ల రూపాయలు ఆక్వాపై వ్యాపారం జరుగుతుంటే ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు ధాన్యాగారంగా పేరొందిన పశ్చిమగోదావరి జిల్లా ఇప్పుడు ఆక్వా రంగంగా ఉంది కానీ ప్రభుత్వం మాత్రం గుర్తించడం లేదని తగిన సహకారం అందించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం మాట్లాడుతూ సొంత దేశం అమెరికాలోనూ ప్రపంచ దేశాల్లో ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తుంటే కేంద్రలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మౌనం వహించటం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి ఆక్వా రంగాన్ని ఆదుకునే చర్యలు త్వరితగతన చేపట్టాలన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం పూర్వపు రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ ఆక్వా రంగంలో అనేకమంది కార్మికులు వ్యవసాయ కార్మికులు మహిళలు ఉపాధి పొందుతున్నారని అలాంటి రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాయన్నారు. సదస్సులో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరే రామ్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు. ఆక్వా రైతు వర్రె ముసలయ్య తదితరులు మాట్లాడారు అనంతరం ఆక్వా రంగా పరిరక్షణ కమిటీ 16 మందితో ఏర్పడింది.

భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

అధికారులకు ఇన్‌చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి ఆదేశం

విశాలాంధ్ర – ఏలూరు : జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణ, భూసేకరణ అంశాలపై అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో కొందరు రైతులకు చెల్లించినవలసిన పరిహారాన్ని వెంటనే చెల్లించి భూములను స్వాధీనం చేసుకోవాలని, నిర్మాణంలో భాగంగా హెచ్ టి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పామర్రు–దిగమర్రు 165 జాతీయ రహదారి నిర్మాణంలో కైకలూరు మండలం గోనేపాడు, తదితర గ్రామాలలో భూసేకరణ పనులను సంబంధిత రైతులతో మాట్లాడి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఏలూరు, జంగారెడ్డి గూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు,రహదారులు, భవనాల శాఖ అధికారులు, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లస్థలాలను కబ్జాదారులకు కట్టబెడుతున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర – యు కొత్తపల్లి : గత వైసిపి ప్రభుత్వం పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం అని కొమరగిరి–2లో 72 ఎకరాలు భూసేకరణ చేసి ఆ భూమిని రెవెన్యూ అధికారులు శిస్తులకు ఆశించి కబ్జాదారులకే కట్టబెడుతూ ఉన్నారని కబ్జా దారులపైచర్యలు చేపట్టకపోతే గురువారం ఇళ్ల స్థలం బాధి తులతో తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపడతామని సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ తాహశీల్ధార్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ గత 20 రోజులు క్రితం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సమక్షంలో అర్జీలు సేకరించి 10 రోజుల్లో వెరిఫికేషన్ చేయించి ప్రతీ పేదవాడికి ఇండ్లస్థలాలు ఇస్తాము కబ్జా దారూలు వేసిన పంటను రెవెన్యూ పరిధిలో హేండ్వర్ చేసుకుని పాట పెడతామని చెప్పిన డిప్యూటీ రెవెన్యూ అధికారులు మళ్ళీ కబ్జా దారులకే ఎకరానికి 8 బస్తాలు లంచానికి ఒప్పందం కుదుర్చుకుని పంటను కబ్జాదారులకే అప్పగించడం జరిగిందని వివరించారు. ఐదు సంత్సరాలగా ఇదే పద్ధతి జరుగు తుందని అందుకే పేదలకు ఇవ్వడంలేదని మండిపడ్డారు. కబ్జా దాడులపై తక్షణ చర్యలు చేపట్టమని మా రాష్ట్ర నాయకులు చెప్పిన ప్రకారం రేపటిలోగా కేసులు నమోదు చేయకపోతే గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద దీక్షా చేపడుతున్నట్లుగా తెలిపారు.

అడ్డుకొండ భూమిని నిరుపేదలకు పట్టాలుగా ఇవ్వాలి

విశాలాంధ్ర – జగ్గంపేట : మండలంలోని మల్లిశాల, గండేపల్లి మండలం కే గోపాలపురం గ్రామాల పరిధిలోని ప్రభుత్వ అడ్డుకొండ భూమిని సాగు చేసుకుంటున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సాగుదారులతో కలిసి తహసీల్దార్, పోలీస్ స్టేషన్ల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జెవిఆర్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రెండు మండలాల రెండు గ్రామాల మధ్య ఉన్న 353 సర్వే నెంబర్లోని 508 ఎకరాల భూమిని రెండు దశాబ్దాల నుండి దళిత, గిరిజన నిరుపేదలు సాగు చేసుకుంటున్నారన్నారు. వెంటనే సాగుదారులకు పట్టాల మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె రామలింగేశ్వరరావు, సురేష్, శీను జాను పిడిఎస్‌యూ (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ పాల్గొన్నారు.

మహిళలు ఉల్లాస్ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర – భీమవరం : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చదువు ఎంతో ముఖ్యమని, ఉల్లాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ కమిటీ సమావేశాన్ని సంబంధిత కమిటీ మెంబర్లతో నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఉల్లాస్ పథకం ప్రధానంగా పెద్దలతో సహా అధికారిక పాఠశాల విద్యను కోల్పోయిన ప్రతి ఒక్కరికి విద్యా అవకాశాలను అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిందన్నారు. దీని ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తిని అక్షరాస్యత వెలుగుతో సాధికారపరచడమేనని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలోని 21,628 మంది స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులను లక్ష్యంగా చేసుకొని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థలు పూర్తిస్థాయిలో మిళితం కావాలని ఆదేశించారు. మే ఐదో తేదీ నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను పెంపొందించనున్నట్టు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు ఒక గంట పాటు విద్యను నేర్పించడం జరుగుతుందని అన్నారు. మండలాల వారిగా అక్షరాస్యత లక్ష్యాలను నిర్దేశించి అంగన్వాడి భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. మండల స్థాయిలో కమిటీలకు తగు సూచనలను అందజేయాలని తెలిపారు. విఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. సమావేశంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జి.సిహెచ్. ప్రభాకర్, కమిటీ సభ్యులు డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మెప్మా ఏవో జి. హెప్సిబా, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, డీఈవో ఆఫీస్ ఏడి సత్యనారాయణ, జడ్పీ సూపరింటెండెంట్ బి వి ఎస్ వి శర్మ, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ కార్యాలయం సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను రేపటి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత టీచర్లదే : ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి – ఏలూరు : నేటి విద్యార్థులను రేపటి భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు రూ.2 కోట్ల విలువైన ప్రయోగ పరికరాలను అందించే కార్యక్ర మాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌లతో కలిసి స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యాద్వారానే అభివృద్ధి సాధ్యమని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందన్నారు. పాఠశాలల స్థాయి నుండి విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని, ప్రతీ విషయాన్నీ తెలుసుకోవాలనే ఉత్సుకతను విద్యార్థులలో రేకెత్తినప్పుడే జీవితంలో ముందుకు వెళ్తారన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు పేరుకు మాత్రమే ఉండేవన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చి ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు, క్రీడా మైదా నాలు, అదనపు తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేం దుకు కృషి చేస్తానన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంపొందించే విధంగా 2కోట్ల రూపాయలతో ప్రయోగ పరికరాలు అందించడం అభినందించదగిన విషయమన్నారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ క్లాస్ రూమ్‌లో విన్న పాఠాలతో పాటు ప్రయోగాల ద్వారా తెలుసుకున్న జ్ఞానం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. విద్యా ర్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా పాఠశా లలో ప్రయోగశాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన షేక్ షాజితా, ఎండి. మొబినాలను దుశ్శాలువాతో ఎంపీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, డీఈఓ వెంకట లక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏపిసి పద్మకుమార్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు, స్థానిక కార్పొరేటర్ టి.అరుణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ కుమార్, పూజారి నిరంజన్, ప్రభృతులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు రత్నరాజు మృతి



విశాలాంధ్ర – రాజోలు : మలికిపురం మండలం రామరాజులంక గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు దేవ రత్నరాజు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కమ్యూనిస్టు ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని గ్రామ, సొసైటీ అభివృద్ధికి కృషిచేశారు. ఆయన మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పలువురు సీపీఐ నాయకులు అన్నారు. రత్నరాజు మృతిపట్ల సీపీఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, గ్రామ శాఖ కార్యదర్శి మేడిచర్ల సత్యనారాయణ, దేవ నాగభూషణం, చింతా శ్యామ్ బాబు, దేవ సైలేంద్ర తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలిపారు.